**A**
**అడల్ట్స్ ఓన్లీ!**

# సారసలోచనలు

''స్వైర విహార ధీరలగు సారస లోచనలున్న చోటికిన్ బోరన లాతివారు చొర బూనినచో రసభంగ మంచు, నే జేరక పువ్వు దీవియల చెంతనె నిల్చి లతాంగి రూపుక న్నారగ జూచి వచ్చితి, నవాంబు... హాంబిక! నీకు దెల్పగన్''

''సారసలోచనలు- అంటే'' అని కుతూహలంగా అడిగింది మాధవి.


''క్రీడా పర్వతం మీద నందనోద్యానం. అక్కడ చక్కని వీణానాదం. అది వాయిస్తున్నది ఎవరో చూసి రమ్మని చెలికాడ్ని వసరాజు పంపించాడు. తన చెలికత్తెల మధ్యన కూర్చుని పాడుతోంది అందాల ...క. ఆమె మధుర సంగీతం మనోహరంగా ఉంది...అంటూ చెలికాడు వర్ణించాడు. అది తెల్సు కదా!'' అని అడిగాడు వేణుగోపాల్.

''పువ్వుల తీగల మాటు నుంచి అంతా చూసి వచ్చాను. కాని, నేను వాళ్ల దగ్గరకి వెళ్లలేదు. ఎందుకంటే వాళ్లు సారసలోచనలు. అంటే, వాళ్లల్లో వాళ్లు బాగా చనువు వున్నవాళ్లు. నేను పోతే రసభంగమవుతుంది- అన్నాడు చెలికాడు. దీనికే మరో అర్థం ఉంది. సారసలోచనలు- అన్నమాటలో 'రస' అన్నపదం తీసేస్తే సాలోచనలు- అవుతుంది. అంటే, 'ఎవడ్రా వీడు! సిగ్గులేకుండా మనమున్న చోటికి వచ్చాడు'- అని వాళ్లనుకుంటారుట. అప్పుడూ రసభంగమవుతుంది- అంటాడు చెలికాడు. వసుచరిత్ర నిండా ఇటువంటి చమత్కారాలే!''

'అనిర్వచనీయమైన ఈ క్షణం నాకోటి నాడుల దారుల్లో విరిసిన, మధురానుభూతిని ఎలా చెప్పగలను?' అన్నట్టు కన్నార్పకుండా చూసింది ఆమె.

''ఏమిటాలోచిస్తున్నావు?'' అంటూ నవ్వాడతడు.

'కవి ఓ ఒడ్డున- శ్రోత మరో ఒడ్డున. మధ్యన భాష్యకారుడు వంతెనలా లేకపోతే రసస్రవంతిని దాటటం సంభవమేనా?' అని ఆమె కనిపించిందిట.



**తటవర్తి రామచంద్రరావు**

అజంతా శిల్పానికి అద్దాలు దిద్దుతూ కాళ్లు ...డుచుకుని- ఓ చేయి నేల కాన్చుకుని వయారంగా కూర్చున్న ఆ ముద్దరాలు తల వూపింది.

నిత్య నితాంత కావ్యరమణీ రమణీయ రసాను సాంగత్యంలో గుండెలు పులకరించేలా రస నిర్ఝరి నృత్యం చేసినట్టు అనిపించిందతనికి.

ఆమె పొంగి పులకరించింది. వెలుగులు వెల ంది. అతనిలో కమ్మని కవితా ఝరులు ప్రవహించాయి. రసానుభూతులు జలకాల ాయి.

కాలం ఎంత గడిచిందో- ఎలా గడిచిందో స్పృహే దు. భుజం మీద స్పర్శకి ఉలిక్కిపడ్డాడతను.

''మాధవి వెళ్లిపోయింది. ఇంకా మీరు భూమికి రాలేదు'' అని మేలమాడింది కమల.

''అసూయా?'' అని నవ్వాడతను.

''కాదు. హెచ్చరిక! నాకు తెలీక అడుగుతా...''

''నీకు తెల్సినా అడుగుతావులే''

''వేళాకోళం కాదు. అన్నీ మాధవికి అంత ఇదిగ ప్పాలా?''

''ఆమె నా విద్యార్థి. తెలియనిది అడిగింది, తెల్సి చెప్పాను. అంతే!''

''హద్దులు దాటితే అపాయం. ఆపై మీ ఇష్టం''



''నీకన్నీ ఒట్టి భయాలు...'' అని అన్నాడేకాని, పది రోజుల తర్వాత...కమల ఏదో పండక్కని పుట్టింటికెళ్లిన మూడోనాడు...వేణుగోపాల్ ఇంట్లో ఒక్కడూ ఉండగా...చల చల్లని పొలవెల్లిలో జాబిల్లి మల్లెమొగ్గలు వెదజల్లినట్టు, సోగకన్నులరాణి మూగచూపులతో రాగాల తీగలై సాగినట్టు- ఇట్టే వచ్చింది. ఓ కాగితం మడత అతని చేతుల్లో పెట్టి అట్టే వెళ్లిపోయింది.

మాస్టారూ!

యుగయుగాలు మీ కోసం వెదికాను. మీకోసమే ఎదురుచూశాను. మిమ్మల్నే క్షణాన మొదటిసారి చూశానో నన్ను నేను మరిచాను.

ఈనాటి చంద్రుడ్ని మరచిపోలేను. ఏనాటి అర్థాలో పొంగిపొరలిస్తున్నాడు. ఈ తారలు తోరణాలై నా అనుభూతి పండుగలో పాల్గొంటున్నాయి. ఈ గాలి ఏ పూల సందేశాలు మోసుకు వచ్చిందో ఎక్కడో ఎప్పుడో నేను పారేసుకున్న మధు మాసాన్ని గుర్తుకు తెస్తూ ఉంది.

ఇది పన్నీటిలో కడిగిన క్షణం. ఇది గీతికలో తడిసి సంధ్య! ఒక వేయి పరిమళాలు వేయి గుసగుసలు వేయి రంగు రంగులు...నాకం ఇది ఒక ఇంద్రజాలం!

మీరే నా చందమామై నా ఇంద్రియాల గిన్నెలని వెన్నెల నింపినట్టు అనుభూతి. నా నాడుల్లో రక్తం ఉత్తుంగ తరంగితమై ఉప్పొం తుంటే- ఉరకలు వేసే నా హృదయం నవ వసంతగానం ఆలపిస్తోంది.

ఈ పాట మీ కోసమే- ఈ మనసు మీ కోసమే. నాకు మీ మనసులో కాస్త చోటివ్వరూ!

-మాధవి!

కమల భయపెట్టినట్టే అయింది. కథ ఇంత దూ వస్తుందని తన వూహకు రాలేదు. మాధవికి ఎంత తెగింపు! అతని గుండెలు దడదలాడాయి. ముచ్చెమటలు పోశాయి.

నయం!

కమల ఇంట్లో లేదు. లేకపోతే, ఈపాటికి తన్నే దుప దులిపేసేది. రంగారావుకి చూపిస్తే? ఛ! 'మీ చెల్లెలు నాకి ప్రేమలేఖ వ్రాసింది' అని తనితో ఎలా చెప్పగలడు? పోనీ సుభద్రకి చెపితే? 'క్లాసు పాఠాలు చెప్పటానికి పం స్తే ప్రేమపాఠాలు నేర్పుతున్నావా మహాశయా?' అని తనని ఆమె తూర్పారబట్టదూ!

తనెలాంటి భ్రమలూ ఆమెకు కల్గించలేదని...వీళ్లని నమ్మించటం ఎలా?

ఇప్పుడేం చేయాలి?

ఆ రాత్రంతా ఆలోచిస్తూనే ఉన్నాడు. చివరకి మాధవికే నచ్చచెప్పాలని నిర్ణయించుకుని ఓ తెల్లవారురూమున నిద్రలోకి జారాడు.

ఆమె మర్నాడు అదే వేళకు వచ్చింది. జడనిండా పూలు తురుముకుని సౌందర్యం బరువుతో శరీరం తూగిపోతూ, కోర్కెల బరువుతో మనస్సు ఊగిపోతూ ఆశల బరువుతో కనురెప్పలు అర్ధనిమీలితం చేసుకు చూసింది.

ఏదో అడగబోయాడు. ఏదీ అడగలేక వెలవెలబోతూ చూశాడు.

''ఈ పూలు మీ పూజకే'' అని దోసెడు పూలు అతని ముందు ఒలకబోసింది.

''తప్పు మాధవీ! తప్పు నువ్వు చేస్తున్నది తప్పు'' అని అతికష్టంమ్మీద అనగలిగాడు.

''గుండెల్లో గులాబీలు పూయించుకుని కన్నుల్లో తేనెలూరింపజేయగల శక్తి ప్రేమకి ఉంది అని మీరేసారన్నారు. మిమ్మల్ని ప్రేమించడం తప్పా?''

''తప్పే. ముమ్మాటికీ తప్పే. పెళ్లయినవాడ్ని, పరాయివాడ్ని...''

అతనికి దగ్గరగా వచ్చి అతని కుర్చీ ముందు నేలమీద కుప్పగా కూలబడి ''మీరు నన్ను పెళ్లి చేసుకుంటే మీరిక పరాయివారు కాదుకదా!'' అంది.

అతను గతుక్కుమన్నాడు.

''నిజంగా నీకేదో పిచ్చి పట్టింది''

ఆమె ముసిముసిగా నవ్వింది.

''ఎందుకు నవ్వుతావు?'' అన్నాడు కోపాన్ని తెచ్చి పెట్టుకుంటూ.

''నాకు పట్టిన పిచ్చేదో మీకు తెల్సిపోయింది. అందుకు.''

''నీకెలా చెప్పాలో ...?'' తనకర్థం కానట్టు తల విదిలించాడు అతను.

''నా కళ్లల్లోకి చూసి చెప్పండి. నేనంటే మీకు ప్రేమలేదూ?'' అని మరీ దగ్గరికి వచ్చింది.

అతని వొళ్లు ఝల్లుమంది. మెల్లమెల్లగా తనకేదో అయిపోతున్నట్లు...అతను ఒళ్లు మర్చిపోయాడు. మరుక్షణం ఏమయ్యేదో...

ఇంతలో ''మాధవీ!'' అన్న పిలుపు వీధి గుమ్మంలో వినిపించి అతను ఉలిక్కిపడ్డాడు.

''మీ వదిన'' అన్నాడు కంగారుగా.

మాధవి పైకి లేచి ముసిపెంగా నవ్వింది ''వదినకు చెప్పనా?''

''చెబుతావా? ఏమని చెబుతావు? నేనేం చేసానని?'' అన్నాడు గబుక్కున పైకి లేస్తూ.

''చేసింది నేనేనని చెబుతానులెండి'' అని మాధవి పరిహాసంగా నవ్వింది.

అతను గుటకలు మ్రింగుతుండగా సుభద్ర లోపలకు వచ్చి ''నమస్కారమండీ! మా మాధవి చదువు ఎలా సాగుతోంది?'' అని పలకరించింది.

అతని ముఖం ఎందుకు వెలవెలబోతోందో ఆమెకర్థం కాలేదు. వాళ్ళని మార్చి మార్చి చూసింది.

''కమలక్క ఊళ్ళో లేదుగా. ఆయన వంట చేసుకుంటాననటేను...సాయం చేయనా అని అంటున్నా'' అంది మాధవి ఏమాత్రం తొణక్కుండా.

''అబ్బే...'' అని బలవంతంగా నవ్వు తెచ్చి పెట్టుకున్నాడతను.

''సాయం చేస్తే తప్పేముందండి...'' అవీ ఇవీ మాట్లాడి భర్త రంగారావు ఇంకా ఇంటికి రాలేదని, పిల్లలు ఎక్కడికో ఆడుకోవడానికి వెళ్లారని, మాధవి వాళ్ళ మేనత్త వచ్చిందని...ఆమెను పిల్చుకుపోవడానికి తనే రావాల్సి వచ్చిందని చెప్పింది సుభద్ర.

## ఎవరి ఆయుష్షు ఎక్కువ?

బ్రిటీషు జన్యు శాస్త్రవేత్తలు కొన్ని రకాల వార్మ్స్ మీద పరిశోధన నిర్వహించి ఈ విషయాన్ని ధ్రువీకరించారు. ఏవైతే ఆడపురుగుల సం, ఆహారం కోసం ఇతర మగ పురుగులతో పోటీకి దిగా ా వాటి జీవనకాలం ఆడపురుగులతో పోలిస్తే తగ్గిపోయిందట. వేవీ లేకుండా ఒంటరిగా జీవించిన మేల్ వార్మ్స్ ఎక్కువ రోజు జీవించాయన్నది పరిశోధనల సారాంశం. మరి ఇది మనుష్యు వర్తించేది లేనిదీ ఇంకా పరిశోధిస్తున్నారు.

–ఆదెళ్ల

"అమ్మయ్య...ఈ పూటకి గండం గడిచింది అని
వస్తే మాస్టారూ. కొంచెం నా పాఠానికి జవాబుచెప్పం
యింది మాధవి.

"ఇదెక్కడి సమస్య? ఎరక్కపోయి ఇరుక్కుపోయ
డలాడించిందీ పిల్ల. రేపు ఏమంటుందో? ఏం చేస్తు
యినా తను తప్పు చదువు చేస్తాడేమో?" చివరికి తన
గబగబా బట్టలు మార్చుకుని వీధి చివరకి వెళ్లి ఎస్.టి
చేసాడు.

"ఏమంత తొందర?" అని పరిహాసం చేసింది

"నవ్వు కట్టిపెట్టు. నువ్వు రేపు రాకపోతే నీ మొం

"రేపు సాయంత్రానికల్లా ఇంట్లో వుంటా!" అ
తను.

★★★

ఆ రోజు కాలేజీలో రెండుమూడుసార్లు తారసప
చిలిపితనం అతన్ని మరీ బెదరగొట్టింది. కమ్మని కల
ర్డానికిలేదు. ఆమె బస్సులో రావడం లేటయితే మా
అదీ అతని భయం. అందుకని సాయంత్రం బజ
ఇల్లు చేరాడు వేణుగోపాల్.

దీపం వెలుగు బయటపడుతోంది. అంటే కమ
ల్లమీద అడుగులు వేస్తూ లోపలికి నడిచాడు. ఆమె
వెళ్లాడు. చంటాడికి ఒళ్ళు తుడిచింది కాబోలు...వా
నాలుగురోజుల విరహం. ఒక్కసారిగా ఒళ్లంతా కళ్ళ
నుంచి వాటేసుకుని ఆమెను బిగియార కౌగలించు
ఆమె ముఖాన్ని ముద్దులతో ముంచెత్తించాడు.

"ఏంటా పని? నేనిక్కడున్నా..." అని గది గువ
అతనికి స్పృహ తెలీలేదు. తన చేతుల్లో వున్న మాధ

"నీ చీర చూసి..." అని నీళ్ళు నమిలాడు.

"సర్లెండి. వెనకటికి పచ్చచీర కట్టుకున్నదల్లా
మహానుభావుడొకడు. నేను నూతి దగ్గర నీళ్ళు తోడు
మీద జారిపడింది. బట్టలు బురదయ్యాయని అం
తమరింత ఘనకార్యం చేస్తారని ఎవరు కలగన్నారు
చింది కమల.

అసలేమీ జరగనట్టు పిల్లవాడికి పౌడరు అద్దు
ముసిముసిగా నవ్వింది.

అతనికి ఒళ్ళు మండిపోయింది.

"కావాలనే జారిపడింది" అన్నాడు అక్కసుగా

మాధవి వైపు చూసింది కమల. ఆమె కళ్లనిం
మంది.

"ఛ...ఏమిటండీ ఆ మాటలు? ఆయన మాటలు పట్టించుకోకు మాధవీ" అని ఆమెను అనునయించింది.

ఇక భరించలేకపోయాడతను. కమల చేయి పట్టుకుని బయటకు లాక్కెళ్లినంత పని చేసాడు. టేబుల్ సొరుగు తీసి "ఇది చదువు. ఎందుకు నిన్ను వెంటనే రమ్మన్నానో నీకు తెలుస్తుంది" అన్నాడు.

అది చదివిన కమల కుతకుతలాడిపోయింది.

"నేనెప్పుడో చెప్పాను మీకు ఇలాంటి

తననుకునే లోపలే "రేపు టైముకి
" అని చిలిపిగా నవ్వుతూ వెళ్లిపో

ను. రెండురోజుల్లో తన్నింత గడగ
? ఏ బలహీనమయిన క్షణంలోన
వ తనకే నమ్మకం పోయిందతనికి.
ో కమల పుట్టింటి వారింటికి ఫోన్

ల.
ు నీకు దక్కదు."
ఆమె అన్నాకగానీ ఫోన్ పెట్టలేద

ది మాధవి. ఆమె చిరునవ్వులలోని
ో కమలకోసం ఇంట్లో ఎదురుచూ
ు ముందే ప్రత్యక్షమవుతుందేమో!
అటూ ఇటూ తిరిగి చీకటిపడ్డాక

వచ్చిందన్నమాట. పిల్లిలా మునివే
ందు గదిలో లేదు. పడక గదిలోకి
ుదకు వొంగుని పౌడరు రాస్తోంది.
చేసుకుంది. అమాంతంగా వెనుక
న్నాడు. గిరుక్కున తనవైపుతిరిగిన

లో కమల గొంతు వినిపించే వరకు
గబుక్కున వదిలేసాడు.

పెళ్లామే అనుకున్నాట్ట మీలాంటి
ంటే సాయం చేయబోయి పాకుడు
కా చీర కట్టుకోమన్నా. ఇంతలోనే
అని ముచ్చటగా మూతి ముడి

న్న మాధవి అతనివైపోసారి చూసి

నీళ్ళు. కమల మనస్సు చివుక్కు

దేదో జరుగుతుందని" అంది పళ్ళు బిగపట్టి.

నిస్సహాయంగా కుర్చీలో కూలబడ్డాడు వేణుగోపాల్.

అప్పుడే చంటివాడికి బట్టలువేసి బయటకు తీసుకువచ్చింది మాధవి.

"ఏమిటీ మాధవీ! ఎందుకిలా రాశావు?" అంది కమల గంభీరంగా.

మాధవి నేల చూపులు చూస్తుండిపోయింది.

"మాస్టార్ని వేళాకోళం చేద్దామని రాసావుకదూ" అని దగ్గరికి వచ్చి నవ్వు తెచ్చిపెట్టుకుంది కమల.

"కాదక్కా! నిజంగానే రాసాను."

కమల ఉలిక్కిపడింది.

"అంటే...నీ ఉద్దేశం?"

"మాస్టార్ని ప్రేమించాను. మంచివాళ్లని ప్రేమించడం తప్పుకాదుకదా!"

"తప్పుకాదు. కానీ మాస్టారికి ఇదివరకే పెళ్లయిపోయింది. ఆ పెళ్లాన్ని నీకెదురుగ్గానే వున్నాను."

"అందుకే నిన్నడుగుతున్నానక్కా. నువ్వు ఒప్పుకుంటే..."

"పెళ్లి కూడా చేసుకుంటావా?" అని దాదాపు అరిచింది కమల.

"అంతకన్నా అదృష్టం మరోటి వుండదు నాకు."

కమలకి మతిపోయినట్టుంది.

"ఈ మాట వింటే మీ అన్నయ్యా, వదిన నన్ను తవ్వి పాతేస్తారు."

"పెళ్లి చేసుకునేది నేను. మధ్య వాళ్లకెందుకు?" అంది మాధవి తొణక్కుండా.

కమలకి వెంటనే నోట మాట రాలేదు. కాసేపటికి తేరుకుని "ఈపాటికి నీ బట్టలు ఆరిపోయి వుంటాయి. అవి మార్చుకుని ఇంటికెళ్ళు" అంది కొంచెం కరుగ్గానే.

బట్టలు మార్చుకుని వచ్చిన మాధవిని చూసి "ఇంకా నిలబడ్డావెందుకు? వెళ్ళు" అంది కమల అసహనంగా.

"మళ్లీ ఎప్పుడు రాను?"

ఆమె అన్న తీరుకు కమల ముఖం జేవురించింది. భర్తవైపు తిరిగి "ఇక లాభంలేదు. మనం వాళ్లింటికి వెళ్లి చెప్పక తప్పేలా లేదు. నడవండి" అంది.

ఆమెకు సంజ్ఞ చేసి పడక గదిలోకి తీసుకువెళ్లాడు వేణుగోపాల్.

"నేను వస్తే మరింత రసాభాస అవుతుంది. నువ్వెళ్లి సుభద్రకి చెప్పు. పిల్లకి పెళ్లిమీద గాలి మళ్లిందని."

"చాల్లెండి. మీ శృంగార కవిత్వమే కొంపమీదకి తెచ్చింది."

అతను నొచ్చుకున్నాడు. "నేనేం చేసాను?"

"మీకు తప్పేనా నాకు తప్పదుగా. అంతా నా కర్మ" అని నుదురు కొట్టుకుంది.

రంగారావుగారింటి నుంచి తిరిగి రావడానికి గంటపైనే పట్టింది కమలకి. అంత వరకూ ఒక యుగంలా గడిచింది వేణుగోపాల్‌కి.

ఆమె ఏం చెబుతుందా అని కాసేపు ఉగ్గపట్టుక్కూర్చున్నాడు. ఇక ఆగలేక "ఏం జరిగింది?" అని తడబడుతూ అడిగాడు.

"నిజం చెప్పండి. మీరు కూడా ఏమయినా ప్రేమలేఖలు వ్రాసారా?"


అతని ముఖం ఎర్రనయింది.

"ఛ...నేనంత దుర్మార్గుడిలా కనిపిస్తున్నానా నీకు?"

"అయితే తక్షణం మనమీ ఇల్లు ఖాళీ చేసి దూరంగా వెళ్లిపోవాలి."

"అంటే?"

"నేనే రహస్యంగా మాస్టార్ని ఒప్పించి పెళ్లి చేసుకుని వుంటే మీరంతా ఏం చేసుండేవాళ్ళు? అందరికీ చెప్పే చేస్తున్నాను. ఆయన్నే పెళ్లి చేసుకుంటాను అంటూ చిన్నతనం నుంచి తల్లిలేని పిల్లని పెంచి పెద్ద చేసిందన్న గౌరవాభిమానాలు లేకుండా



వాళ్ల వదినతో వాదించింది. సుభద్రగారిక భరిం లేకపోయింది. మాధవి చెంపలు వాయించింది. నేనిక అక్కడుండలేక వచ్చేసా...''

అతను విమూఢునిలా చాలాసేపు కూర్చుండిపోయాడు.

''నువ్వు చెప్పినట్టు చేయడమే మంచిది. వెంటనే సెలవు పెడతాను. అటెటయినా వెళ్లిపోదాం. తిరిగి వచ్చిన వెంటనే ఇల్లు మార్చేద్దాం... అప్పటికీ దారి లేకపోతే ఆ కాలే జీయే వదిలేస్తాను. ఈ ఊర్నించి వెళ్లిపోదాం. మంచి కుటుంబం నుంచి వచ్చిన ఓ ఆడ పిల్ల జీవితానికి మచ్చ వచ్చే పాపం మూటకట్టుకుని మనం ఇక్కడ వుండవద్దు.''

కమల ఇక తట్టుకోలేకపోయింది.

''నన్ను క్షమించండి. చేయని తప్పుకి మిమ్మల్ని అనవసరంగా నిందించాను'' అంటూ అతన్ని కౌగలించుకుని బావురుమంది.

★★★

కమలా వాళ్లక్కయ్య ఇంట్లో కొన్నాళ్ళు, వేణుగోపాల్ తల్లిదండ్రుల దగ్గర కొన్నాళ్లు గడిపి పదిరోజుల తరువాత తిరిగి వచ్చారు. ఇక ఇల్లు మారిపోవాలి అని అనుకుంటూ తలుపు తెరిచిన వాళ్లకి గుమ్మంలోనే ఒక కవరు కనిపించింది.

కవరు మీద 'కమలక్కకి' అని వ్రాసి వుంది. అయోమయంగా అతనివైపు చూసింది కమల. భార్య పరిస్థితికి జాలిపడి ''ఫర్వాలేదు చదువు'' అంటూ ఆమెను పొదవి పట్టుకుని కూర్చొబె ట్టాడు వేణుగోపాల్. వణికే వ్రేళ్ళను బిగదీసుకుంటూ ఉత్తరాన్ని చేతబట్టుకుంది కమల.

అక్కా!

ఎదుగుతున్న పిల్లలు ఇద్దరు, పెళ్లికెదిగి తన మీద ఆధారపడివున్న చెల్లెలు ఒకతె- వున్న మనిషి పర స్త్రీ వ్యామోహంలో పడి కుటుంబ బాధ్యతని మర్చిపోతే అందులో భార్యకి అసలేమీ తెలీకుండా ఈ ఘోరం జరుగుతుంటే అది తెల్సిన వాళ్ళే చేయాలి? ఇది తప్పు అని ఆ మనిషికి చెప్పగలిగే పెద్దవాళ్లెవరూ లేనప్పుడు అది తెల్సిన ఒక్క మనిషి అతని కంటే బాగా చిన్నది అయినప్పుడు అందులో అది అతని చెల్లెలే అయినప్పుడు ఏం చేయాలి? దురదృష్టవశాత్తు ఆ చెల్లెల్ని నేనే! అతను మా అన్నయ్య.

ఆశ్చర్యపోకు అక్కా. ఇది నిజం. ఆరునెలలుగా రోజూ ఆఫీసులో పని ఎక్కువగా వుందని అబద్ధాలాడుతూ కొన్ని రాత్రిళ్ళు ఇంటికే రాకుండా ఓ వన్నెలాడి వలలో ఇరు క్కుని గిలగిలలాడుతున్న మా అన్నయ్యని ఎలా బయట పడేలా చేయాలి? భర్త మీద ఎంతో నమ్మకం పెట్టుకున్న ఆ మహాఇల్లాలి మనసు నొచ్చుకోకుండా ఆ ముల్లుని ఎలా తొలగించాలి? నా చిన్నతనం నుంచీ తల్లిని మించిన తల్లి అయిన మా వదిన కంట నీరు చిందకుండా చూడవల్సిన బాధ్యత నాదికాదా!

గత పదిహేనురోజులుగా ఇదే నా ఆరాటం.

ఆవేళ మాస్టారు వసుచరిత్ర పాఠం చెబుతూ 'సారసలోచన' అన్న పదానికి అర్థం చెబుతుంటే చటుక్కున నాకో ఆలోచన వచ్చింది. కుమార్తె కళ్ళబడితేనే సిగ్గులేదా అని అంటుందని భయపడ్డాడు రాజు చెలికాడు. ఇక బహిరంగా సిగ్గుపడేంత పని చేస్తే ఏమవు తుంది?

మా అన్నయ్య తను చేస్తున్న పనికి సిగ్గుపడేలా చేయాలంటే ఇంట్లో వాళ్ళు సిగ్గుపడే పనిని నేనే ఏదోటి చేయాలి. చిన్న గీత పెద్దగీత సామెత. అంతే!

అందుకే నేనే నాటకం ఆడాను.నా ప్రేమలేఖ నా కవిత్వం కాదు. మాస్టారు నా పుట్టిన రోజు కానుకగా ఇచ్చిన శేషేంద్రశర్మగారి కవితల్లో కొన్ని చరణాలు కూర్చితే తయారయిన లేఖ అది.నా ప్రేమలేఖ ఎంత కల్పనో నా ప్రేమకథా అంతే కల్పన.

నేనే రహస్యంగా మాస్టార్ని ఒప్పించి పెళ్లి చేసుకుని వుంటే మీరంతా ఏం చేసేవాళ్ళు అని మీ అందరితో అన్నయ్య ఎదురుగా అంత గట్టిగా వాదించింది ఎందుకనుకున్నావ్? ఈ మాత్రం దానికే నాది తప్పయినప్పుడు తను చేస్తున్నది మరింకెంత పెద్ద తప్పో అన్న య్యకి తెల్సి రావాలనే.

వదిన నన్ను కొట్టిన చెంపదెబ్బలు తగలవల్సిన చోటనే తగిలాయి. తన చెల్లెలు ఇప్పుడే అఘాయిత్యం చేస్తానని చెపుతోంది. రేపు తన కూతురు ఎదిగివచ్చి చెప్పకుండానే మరో ప్రళయం తెచ్చి పెట్టదని గ్యారంటీ ఏది?

ఇంటి యజమాని దారి తప్పుతుంటే ఇక పిల్లలకి సరైన దారి ఎలా కనిపిస్తుంది? నా కళ్లల్లో నీళ్ళు చూసిన అన్నయ్యకి తన తప్పు తెల్సి వచ్చి వుండాలి. పిల్లలు తప్పు చేయ కుండా చూడవల్సిన బాధ్యత తెల్సి వచ్చి వుండాలి.

ఈ పదిరోజుల్లో మా ఇంట్లో ఎన్ని మార్పులు వచ్చాయనుకున్నావు? అన్నయ్య ఇప్పుడు ఇంటికి లేటుగా రావడంలేదు. ఈ నెల జీతం అంతా వదిన చేతుల్లో పెట్టేసాడు. సాయంత్రం వేళ పిల్లలేం చదువుతున్నారో అడుగుతున్నాడు.

ఆ మధ్య మా అత్తయ్య వచ్చినప్పుడు నా పెళ్లి సంగతి ఎత్తితే 'ఇప్పుడప్పుడే దానికి పెళ్ళేమిటి అత్తయ్యా. చదువుకుంటోందిగా' అని మామూలుగా అన్న అన్నయ్య 'ఇక ఆలస్యం చేయడం మంచిదికాదు. తొందర్లోనే తాంబూలాలు పుచ్చుకుందాం రమ్మని అత్త య్యకి చెప్పి వస్తా' అని నిన్న రాత్రి వదినతో అంటుంటే విన్నా.

వల్లమాలిన సంతోషంతో నా మనస్సు ఉప్పొంగిపోయింది. ఎన్నాళ్లుగానో మా బావ వ్రాసిన ప్రేమలేఖని సిగ్గుపడి పెట్టుక్కూర్చున్నా. రాత్రికి రాత్రి దానికి జవాబు వ్రాసే వరకూ మనస్సుండబట్టలేదు. ఈ శుభవార్త చెప్పాలని ప్రొద్దున్నే మీ ఇంటికి పరిగెత్తుకు వచ్చాను. మీరింకా తిరిగి రాలేదని మీ ఇంటావిడ చెప్పింది.

మిమ్మల్ని చూసేదాకా ఆగలేక ఈ ఉత్తరం వ్రాసి పెడుతున్నా.

మీకు తెలీకుండా మీరీ నాటకంలో మీ పాత్రలు ఎంతో గొప్పగా పోషించారు. నన్ను పెంచిన తల్లి కన్నీళ్లు చిందకుండా నా సమస్యని పరిష్కరించుకోగలిగాను. అందుకు మీకెంతో రుణపడి వున్నా. మిమ్మల్ని బాధపెట్టాను. అందుకు నన్ను క్షమించండి.

మీయందున్న చనువుకొద్దీ నేనింత సాహసం చేయగలిగాను. మీరెంతో గొప్ప మనసు న్నవారు. మరొకరయితే నేను చేసినదానికి ఎంత రాద్ధాంతం జరిగేదో! ఇప్పుడు తల్చు కుంటే ఏదో భయంతో నాకొళ్లు జల్లుమంటోంది.

ఒకటి మాత్రం నిజం అక్కా! ప్రేమలేఖ వ్రాయటం వరకే నేను చేసింది. మాస్టారను కుంటున్నట్టు...కావాలని నేనలా దొడ్లోపడిపోలేదు. అదంతా యాదృచ్ఛికం.

నీ చీర కట్టుకున్నందుకు జరిగిన సంఘటనకి నేనెంతో సిగ్గుపడుతున్నా! నన్ను క్షమి స్తావు కదూ!

ప్రేమతో నీ చెల్లెలు!

-మాధవి

★

